प्रेस प्रकाशनी **PRESS RELEASE**

भारतीय रिज़र्व बैंक
**RESERVE BANK OF INDIA**

वेबसाइट : www.rbi.org.in/hindi
Website : www.rbi.org.in
ई-मेल/email : helpdoc@rbi.org.in

**संचार विभाग,** केंद्रीय कार्यालय, शहीद भगत सिंह मार्ग, फोर्ट, मुंबई - 400 001
**Department of Communication**, Central Office, Shahid Bhagat Singh Marg, Fort, Mumbai - 400 001 फोन/Phone: 022 - 2266 0502

తేది: 18/07/2024

## శ్రీ హరిహరేశ్వర్ పట్టణ సహకార బ్యాంకు లిమిటెడ్, హరిహర్,కర్ణాటక పై భారతీయ రిజర్వు బ్యాంకు వారిచే ఆర్థిక జరిమానా విధింపు

పట్టణ సహకార బ్యాంకులకు "బహిర్గత పరిమితుల విధివిధానాలు మరియు ఇతర చట్టపరమైన నిబంధనల" పై రిజర్వ్వు బ్యాంకు వారు జారీ చేసిన ఆదేశాలను పాటించనందులకు గాను శ్రీ హరిహరేశ్వర్ పట్టణ సహకార బ్యాంకు లిమిటెడ్, హరిహర్,కర్ణాటక పై భారతీయ రిజర్వు బ్యాంకు తమ ఉత్తర్వు తేది 15 జులై, 2024 ద్వారా రు.50,000/- (అక్షరాల ఏభై వేల రూపాయలు మాత్రమె) ఆర్థిక జరిమానా (పెనాల్టీ) విధించింది. బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టము 1949 లోని సెక్షన్ 47 ఎ(1) (సి) మరియు సెక్షన్ 46(4)(ఐ) మరియు సెక్షన్ 56 ల ద్వారా తమకు సంక్రమించిన అధికారాలకు లోబడి రిజర్వు బ్యాంకు ఈ జరిమానా ను విధించడమైనది. ఈ బ్యాంకులో 31 మార్చ్ 2022 ఆర్థిక పట్టికల ఆధారంగా భారతీయ రిజర్వు బ్యాంకు చట్టబద్ధ తనిఖీ నిర్వహించారు. ఆ తనిఖీ లో ఈ బ్యాంకు, చట్టపరముగా పాటించవలసిన విధి విధానాలను/భారతీయ రిజర్వు బ్యాంకు ఆదేశాలను పాటించలేదని గమనించి, ఈ బ్యాంకుపై జరిమానా ఎందుకు విధించకూడదో వివరణ ఇవ్వవలసినదిగా నోటీసు ఇవ్వడమైనది. ఈ బ్యాంకు సమర్పించిన వివరణ పరిశీలించిన మీదట, వ్యక్తిగత మౌఖిక విచారణ లో వాదన విన్నమీదట,రిజర్వు బ్యాంకు వారు సూచించిన చట్టబద్ధమైన ఆదేశాల ఉల్లంఘన, విజ్ఞతతో కూడిన అంతర బ్యాంకుల స్థూల పరిమితుల ఉల్లంఘన, మరియు కౌంటర్ పార్టీ బహిర్గత పరిమితుల ఉల్లంఘన జరిగిందని నిర్ధారించుకుని ఈ బ్యాంకు పై ఆర్థిక జరిమానాను విధించడమైనది.ఈ చర్య భారతీయ రిజర్వు బ్యాంకు నియంత్రణ అనుపాలనల లోపాలపై ఆధారపడి తీసుకున్నదే తప్ప, బ్యాంక్ తన వినియోగదారులతో కుదుర్చుకున్న ఏదైనా లావాదేవీ లేదా ఒప్పందం యొక్క చెల్లుబాటుపై వ్యక్తీకరించే అభిప్రాయంగా అన్వయించుకోరాదు. మరియు, ఈ ఆర్థిక జరిమానా విధించడం వలన ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు పై భారతీయ రిజర్వు బ్యాంకు తీసుకునే ఏ ఇతర చర్య పై ప్రతికూల ప్రభావం చూపదు.

**(పునీత్ పంచోళీ)**
చీఫ్ జనరల్ మేనేజర్

**పత్రికా ప్రకటన: 2024-2025/725**